# ఈ నెల 26న జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారుల ఎంపికలు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 24, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న సంగారెడ్డిలోని అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 8 గంటలకు జిల్లాస్థాయిలో అండర్-18, 12, 10, 14 విభాగంలో బాల, బాలికల ఎంపికలు నిర్వహించడం జరుగుతుందని సంగారెడ్డి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రెటరీ ఎండి జావీద్ అలీ గురువారం నాడొక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడాల ఎంపికలకు హాజరయ్యే బాల, బాలికలు 25వ తేదీలోపు 100 రూపాయలు చెల్లించి పేరు నమోదుచేసుకోవాలని ఆయన సూచించారు. ఈ జిల్లాస్థాయిలో గెలుపొందిన బాల, బాలికలను వచ్చేనెల 5, 6వ తేదీలలో గచ్చిబౌలిలోని అథ్లెటిక్స్ స్టేడియంకు పంపించడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోరకు 9849355586 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

# అసైన్‌మెంట్ భూములకు కొత్త పట్టాపాస్‌బుక్‌లు ఇవ్వాలి

**కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెట మానిక్**

**సంగారెడ్డి, నవంబర్ 23, ప్రభాతార్త:** అసైన్‌మెంట్ భూములకు కొత్త పట్టాపాస్‌బుక్కులు ఇవ్వాలని, రైతుబంధు, రైతు బీమా సౌకర్యాలను కల్పించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మానిక్ డిమాండ్ చేశారు. గురువారంనాడు మండల పరిధిలోని కొండారెడ్డిపల్లిలో అసైన్‌మెంట్ భూముల్లో సాగుచేసుకుంటు పాత పాస్‌బుక్కులు మాత్రమే కలిగిఉన్న రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి గ్రామంలో మొత్తం 90మంది ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు ఇచ్చిన భూమిలో సాగుచేసుకుంటు బ్రతుకుతున్నారని, వారికి వన్‌బి కూడా ఇచ్చారని, అయితే కొత్త పాస్‌బుక్కులు లేకపోవటంతో రైతు బంధు పొందలేక పోతున్నారని తెలిపారు. దీని వల్ల నిరుపేద దళిత, గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. అందుకని ధరణిలో ఉన్న భూ సమస్యలను వెంటనే పరిష్కరించ రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్‌తోపాటు గ్రామానికి చెందిన రైతులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ హరీష్, ఇతర అధికారులు

## రెండు పడకల గదుల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి
# అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తాం

**-జిల్లా కలెక్టర్ హరీష్**

**మెదక్ అర్బన్, నవంబర్24 ప్రభాతవార్త:** రెండు పడకల గదుల గృహాల నిర్మాణాన్ని నిర్ధారిత సమయంలో పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. గురువారం రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి వేముల ప్రశాత్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్, హౌసింగ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో రెండు పడకల గదుల గృహాల నిర్మాణం పురోగతి, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సమీక్షించారు. మేడ్చల్ జిల్లా నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరీష్ మాట్లాడుతూ జిల్లాకు 5,254 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు కాగా ఇంత వరకు 3,665 ఇళ్లకు పరిపాలనా ఆమోదం ఇచ్చి 2,344 ఇండ్లు పూర్తి గావించామని, మరో వేయి ఇండ్ల ప్రగతి చివరి దశలో ఉన్నాయని, నిర్ధారిత సమయంలోగా పూర్తి, అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. 63 గ్రామ పంచాయితీలలో చేపట్టిన పోడు భూముల పరిశీలన కేంత్ర స్థాయిలో పూర్తి చేసి 39 గ్రామ పంచాయితీలలో గ్రామ సభలు కూడా నిర్వహించామని, మిగతా 24 గ్రామ పంచాయితీల్లో రెండు రోజుల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి సబ్ డివిజనల్ స్థాయిలో పరిశీలనకు పంపుతామని అన్నారు. జిల్లాలో 220 గ్రామ పంచాయితీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలు, 21 మండలాలలో 64 బృహత్ పల్లె ప్రకృతి వనాలు ఏర్పాటు చేశామని, మిగతా ప్రాంతాలలో ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, అడిషనల్ ఎస్పీ బాలస్వామి, డీఆర్‌డీవో శ్రీనివాస్, పంచాయితీ రాజ్ ఈఈ సత్యారెడ్డి, ఆర్డీవో సాయిరాం, గిరిజన అభివృద్ధి అధికారి కేశూరాం తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేతులో మోసపోతున్న భూ కొనుగోలు దారులు

**నారాయణఖేడ్ డిఎస్పీ బాలాజీ**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నారాయణఖేడ్ డిఎస్పీ బాలాజీ

**కంగ్టి, నవంబర్ 24, ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని రాజారాం తాండ చౌరస్తాలో గురువారం నాడు నారాయణఖేడ్ డిఎస్పీ బాలాజీ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు నారాయణఖేడ్ ప్రాంత పరిధిలో కంగ్టి మండలంలో ఆయా గ్రామాల లోని రైతులు, దళారులు కలిసి, భూమిని కొనుగోలు చేసేవారికి మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. భూ కొనుగోలు దారులు భూమికొన్న ప్రాంతంలో చుట్టుప్రక్కల వారందరికి అడిగి, అలాగే రెవెన్యూ కార్యాలయంలో తెలుసుకొని భూ విక్రయాలు జరుపుకోవాలని డిఎస్పీ ఆదేశించారు. అదే విధంగా మండలంలోని దళారులు అతితక్కువ ధరలో భూములను ఇప్పిస్తామని చెప్పి వారిదగ్గర నుండి అధికమొత్తంలో డబ్బులు తీసుకొని అగ్రిమెంట్ చేయించుకుంటున్నారు. దీనికి కాలవ్యవధిలో రిజిస్ట్రేషన్‌కు రాకుండా మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇలాంటి మోసాలకు పాల్పడితే వారిపైన కఠినమైన చర్యలు తీసుకొని, వారిపై పీడియాక్టు నమోదుచేస్తామని డిఎస్పీ హెచ్చరించారు. కాగా కంగ్టి సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆయా గ్రామాల కూడలివద్ద హెచ్చరికబోర్డులను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు తమ పట్టపాస్‌బుక్‌లను, దళారుల చేతులకు ఇవ్వకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూములను కొనేవారు ప్రస్తుత మార్కెట్ ధరలు తెలుసుకొని, గ్రామ, మండల, నియోజకవర్గ ప్రతినిధులతో భూమిచుట్టు ప్రక్కల ఉన్నవారిని సంప్రదించి కొనుగోలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ బాలాజీ వెంటా కంగ్టి సిఐ వెంకటేశ్వరరావు, ఏఎస్ఐ డిఎన్‌ఈశ్వర్, చుట్టు ప్రక్కల గ్రామస్థులు, మీడియా మిత్రులు ఉన్నారు.

# ఫారెస్ట్ అధికారి హంతకులను కఠినంగా శిక్షించాలి



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న అటవీశాఖ అధికారులు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 24, ప్రభాతవార్త:** ఫారెస్ట్ అధికారి శ్రీనివాస్ రావును హత్యచేసిన హంతకులను కఠినంగా శిక్షించాలని అటవీశాఖ అధికారులకు, సిబ్బందికి తగిన రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి జిల్లాకు చెందిన ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది గురువారం నాడు జిల్లా కలెక్టర్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడవి సంపదను రక్షించేందుకు అధికారులు, సిబ్బంది కఠినంగా శ్రమిస్తున్నారని అయినప్పటికి అధికారులపై దాడులు అగడంలేదని వారు పేర్కొన్నారు. అడవిసంపదను సంరక్షించేందుకు అహర్నిశలు కృషిచేసిన ఫారెస్ట్ అధికారిని దారుణంగా హ్యాత చేశారని అన్నారు. ఈ హత్యకు బాద్యులైన హంతకులను కఠినంగా శిక్షించేందుకు ప్రత్యేక ఫాస్ట్‌కోర్టును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫారెస్ట్ అధికారులకు, సిబ్బందికి రక్షణ కల్పించాలని అవసరమైన అయుధాలను అందించాలని వారు డిమాండ్ చేశారు. అంతకుముందు కలెక్టర్ కార్యాలయం వరకు అటవీశాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంచేందుకు
# వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం

**ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్ అర్బన్, నవంబర్24 ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఆలోచన, సృజనాత్మకత శక్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శన ఎంతో దోహపడుతుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక వెస్లీ ఉన్నత పాఠశాలలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2022 జిల్లా స్థాయి ఇన్‌స్పైర్, వైజ్ఞానిక ప్రదర్శనను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో వైజ్ఞానిక ప్రదర్శనలు సంగారెడ్డిలో జరగేవని, తెలంగాణ రాష్ట్రం అవతరించిన తరువాత మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం వైజ్ఞానిక ప్రదర్శనలు ఇక్కడ ఘనంగా జరుగుతున్నాయన్నారు. శాస్త్రవేత్తలు అందించినటువంటి శాస్త్ర, సాంకేతిక విజ్ఞానాన్ని సరైన రీతిలో విద్యార్థులు అందిపుచ్చుకొని భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలు కావాలని విద్యార్థులకు సూచించారు. మనిషి పుట్టుక నుండే సైన్స్ ఉన్నా, ఆ కాలంలో అది సైన్స్ అని తెలియదని, కానీ నేడు సైన్స్ బాగా అభివృద్ధి చెదిందని, చాలా మంది యువ శాస్త్రవేత్తలు ముందుకు వస్తున్నారని తెలిపారు. శాస్త్రవేత్తలు ఆవిష్కరిస్తున్న కొత్త ప్రయోగాలు సమాజానికి ఉపయోగపడే రీతిలో ఉపయోగించాలని హితవు చెప్పారు. ఇటీవల కరోనా సమయంలో ప్రపంచమంతా ఉలిక్కి పడుతున్న సందర్భంలో శాస్త్రవేత్తలు వ్యాక్సిన్‌ను కొనుగొన్నారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 438 వైజ్ఞానిక ప్రదర్శనలు, 36 ఇన్స్‌పైర్ ఎగ్జిబిట్స్ ప్రదర్శనకు రావడం ఎంతో సంతోషమని అన్నారు. భవిష్యత్తు తరాలకు ఇదొక మంచి వేదికని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను ఆమె తిలకించి ప్రదర్శించిన నమూనాలు, వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు విద్యార్థినిలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మెదక్ డీఎస్పీ సైదులు, మెదక్ మండల విద్యాధికారి నీలకంఠం, ఆయా ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# విద్యార్థులు చైతన్యవంతులైనప్పుడే దేశం గొప్ప స్థితిలో ఉంటుంది

**తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరి గౌరిశంకర్**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 24, ప్రభాతవార్త:** విద్యార్థులు చైతన్యవంతులైనప్పుడే దేశం గొప్ప స్థితిలో ఉంటుందని తెలంగాణ రాష్ట్ర సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరి గౌరిశంకర్ అన్నారు. గురువారం నాడు రామాయంపేట స్నేహ విద్యాసంస్థల చైర్మెన్ వలిశెట్టి సత్యనారాయణ ఆద్వర్యంలో స్థానిక బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఇంటర్‌మీడియట్ జూనియర్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ప్రపంచానికి దారి చూపే దారిదివ్వెలు విద్యార్థులు అని అన్నారు. విద్యార్థి దశలో నేర్చుకున్న సంస్కారం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు తమ చదువుతో పాటు ముఖ్యంగా సంస్కారం నేర్చుకోవాలన్నారు. స్నేహ విద్యా సంస్థల చైర్మెన్ వలిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తమ కళాశాలలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు చాలా గొప్ప ఉద్యోగాలలో ఉన్నారని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించు కోవాలన్నారు. తద్వారా తమ తల్లిదండ్రులతో పాటు పాఠాలు చెప్పిన గురువు లకు కూడా పేరు వస్తుందన్నారు. గ్రామీన ప్రాంతాల నుండి వచ్చిన చాలా మంది విద్యార్థులు ఈరోజు విదేశాలలో ఉద్యోగాలు చేయడం తనకు ఎంతో సంతోషా నిస్తుందని తెలిపారు. స్థానిక ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ ఇంటర్‌మీడియట్ స్థాయి జీవితాన్నే మలుపు తిప్పే స్థాయి అని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి విద్య తో పాటు సమాజంలోని పరిస్థితులను కూడా బ్యాలన్స్ చేసుకోవాలని అన్నారు. ముఖ్యంగా సంస్కారం నేర్చుకొని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. కాలేజీలలో స్నేహితులు ఎంతో ముఖ్యమని, అలాగే నాన్న, అమ్మ, అక్క, చెల్లి, అన్న, తమ్ముడు, అత్త, మామ లాంటి కుటుంబ సంబంధా లు కూడా ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డా॥ కిషోర్‌రెడ్డి, లయన్స్ క్లబ్ మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.ఆర్. సూర్య రాజ్, స్నేహా జూనియర్, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందంతో పాటు విద్యార్తిని, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న జూలూరి గౌరిశంకర్

# సిద్దిపేట డిటిఓ కార్యాలయంలో హై డ్రామ

**కార్యాలయంలో విజిలెన్స్ విభాగం అడిటింగ్ అధికారుల తనిఖీలు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని సిద్దిపేట జిల్లా రోడ్డు రవాణా సంస్థ శాఖ (డిటిఓ) కార్యాలయంలో గంటల పాటు గురువారం హై డ్రామ కొనసాగింది. విజిలెన్స్ విభాగం అడిటింగ్ అధికారులకు డిటిఓ కార్యాలయం అధికారులపై ఫిర్యాదులు రావడంతో మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. డిటిఓ కార్యాలయం నుంచి ప్రభుత్వ ఖాజానకు బ్యాంకులో జమ చేయాల్సిన డీడీలు గత 20 రోజుల నుంచి జమ చేయకుండా ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం చేసినట్లు సమాచారం అందుకున్న విజిలెన్స్ విభాగం అడిటింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. అధికారులు తనిఖీలు నిర్వహించే సమయంలో డిటిఓ దుర్గాప్రసాద్ అందుబాటులో లేరు. తనిఖీల విషయం తెలుసుకున్న డిటిఓ దుర్గాప్రసాద్ హుటా హుటిన కార్యాలయానికి చేరుకున్నట్లు సమాచారం. మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు విజిలెన్స్ విభాగం అడిటింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. రాత్రి 9 గంటల వరకు కార్యాలయంలోకి ఎవరిని రానివ్వలేదు. విజిలెన్స్ విభాగం అడిటింగ్ అధికారులు అడిటింగ్ చేసిన పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉంది.



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

# విద్యా నైపుణ్యాలకు పునాది ప్రాథమిక పాఠశాలలోనే..

**విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వచ్చే సంవత్సరం జరిగే నేషనల్ అక్కడమిక్ సర్వేలో రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా నాణ్యమైన విద్యను అందించాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో గురువారం అమె ఎంపిడిఓలు, ఎంఈఓలు, అర్‌అండ్‌బి, టిఎస్ ఈడబ్ల్యుఐడిసి, నిర్మాణ ఏజెన్సీలు, ఏఈఓ, ఏఓ పలు శాఖలతో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఇంగ్లీష్, తెలుగు చదవడం, రాయడంపై విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతి రోజు విద్యార్థుల క్లాస్ వర్క్స్, హోం వర్క్‌ను పరిశీలించాలన్నారు. విద్యార్థులకు అభ్యసన ఉపకరణాలు ఉపయోగించి విద్యా భోదన చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు జ్ఞానాన్ని అందించే వారదులుగా పని చేయాలని సూచించారు. విద్యార్థులలో విద్య నైపుణ్యాలకు పునాది పడేది ప్రాథమిక పాఠశాల స్థాయిలోనేనని తెలిపారు. జిల్లాలో మన ఊరు మన బడి పథకం అమలు చాలా బాగా జరిగేలా సమావేశాలు నిర్వహిస్తున్న జిల్లా కలెక్టర్‌ను అమె అభినందించారు. జిల్లాలో మన ఊరు మన బడిలో మొదటి విడతలో 254 పాఠశాలలు కేటాయించడం జరిగిందన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమానికి నిధుల కొరత లేదని ఎట్టి పరిస్థితుల్లో వంద శాతం నిధులు తప్పకుండా అందిస్తామన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు నాణ్యతతో చూడ ముచ్చటగా ఉండాలన్నారు. చిన్న చిన్న పొరపాట్లు ఉంటే సరి చూసుకున్న తర్వాత కలర్లు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, సమగ్ర శిక్ష అడిషనల్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాశాఖ డైరెక్టర్ దేవసేన

## వ్యర్థాలను నివారించడంలో
# మహిళలు కీలకపాత్ర పోషించాలి

**మున్సిపల్ కమిషనర్ సుజాత**

**సంగారెడ్డి, నవంబర్ 24, ప్రభాతవార్త:** వ్యర్థాల నిర్వహణ సమాజానికి ప్రభుత్వానికి పెనుభారంగా మారుతోందని వ్యర్థాలను నివారించడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని అమీన్‌పూర్ మున్సిపల్ కమీషనర్ ఎ.సుజాత పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇంట్లో పోగయ్యే చెత్తను ఇంట్లోనే పొడిచెత్త, తడిచెత్తగా విభజించుకొని వ్యర్థపదార్థాలను చక్కగా నిర్వహించుకోవడం ద్వారా మహిళలు సమాజానికి ఎంతగానో ఉపయోగపడగలరని ఆమె అన్నారు. వ్యర్థాల నిర్వాహణ మున్సిపాలిటీకి, ప్రభుత్వానికి పెద్ద సమస్యగా మరుతోందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీరంగూడ సాయి కాలనీలో మహిళలకు వ్యర్థపదార్థాల విభజన, నిర్వాహణపై నిర్వహించిన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. హిందూస్థాన్ కోకో కోలా బేవరీస్ కంపనీ అమీన్‌పూర్ మున్సిపాలిటి సంయుక్తంగా నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాలను విభజించి వాటిని సక్రమంగా నిర్వహిస్తే ఎన్నో లాభాలున్నాయని ముఖ్యంగా వర్యావరణాన్ని రక్షించుకోగలుగుతామన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి ముప్పు కలిగిస్తున్నాయని కనున ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించుకోవాలని ఆమె సూచించారు. అమీన్‌పూర్ పురపాలక సంఘాన్ని పరిశ్రుభంగా, పచ్చదనంతో కళకళలాడేందుకు ప్రతి మహిళ కృషి చేయాలని ఆమె కోరారు. మహిళల్లో వ్యర్థాల పట్ల చైతన్యం తెచ్చేందుకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో చేర్చుకున్న విషయాలను మిగతా వారికి తెలియజేయాలని ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముందుకు వచ్చిన కోకాకోలా కంపెనీకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బాలామణి, వార్డు నాయకులు బాలరాజు, కోకాకోల కంపెనీ ప్రతినిధి కెఎస్‌ఎస్‌బాపూజీ, సెర్చ్ ఎన్‌జిఓ సంస్థ కార్యదర్శి పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. వార్డులో ఉన్న సుమారు 120మంది మహిళలు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సుజాత



వలియొద్దీన్‌కు కండువా కప్పుతున్న హోంమంత్రి మహ్మూద్‌అలీ

# గజ్వేల్‌లో హోంమంత్రి పర్యటన

**-గ్యారాషహీద్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు**

**గజ్వేల్, నవంబరు 24 (ప్రభాతవార్త):** 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంతో ప్రత్యేక రాష్ట్రం సాధించుకొని బంగారు తెలంగాణ దిశగా అభివృద్ధి పరుస్తున్న సిఎం కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని రాష్ట్ర హోంమంత్రి మహ్మూద్‌అలీ పేర్కొన్నారు. గురువారం గజ్వేల్ పట్టణంలో హోంమంత్రి మహ్మూద్‌అలీ పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయానికి చేరుకున్న హోంమంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించగా మంత్రికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళిలు స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుండి గ్యారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. తంజుముల్ మజీద్‌కి వెళ్ళిన హోంమంత్రిని మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ యూసుఫొద్దీన్, వలియొద్దీన్, మైనార్టీ నాయకులు పూలమాలతో సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సిఎం కెసిఆర్ కృషి ఎనలే నిదన్నారు.

**హోంమంత్రి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరిన వలియొద్దీన్**

హోంమంత్రి మహ్మూద్‌అలీ సమక్షంలో గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వలియొద్దీన్ టిఆర్ఎస్ పార్టీలో చేరారు. హోంమంత్రి మహ్మూద్‌అలీ వలియొద్దీన్ నివాసానికి చేరుకొని అతనికి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని పేర్కొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ జకియొద్దీన్, స్థానిక కౌన్సిలర్లు అత్తెల్లి శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, యూత్ అధ్యక్షుడు స్వామిచారి, కిషన్‌రెడ్డి, గుంటుకు రాజు, గంగిశెట్టి రవీందర్, ప్రజ్ఞాపూర్ మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖాజా మొహినొద్దీన్, మైనార్టీ నాయకుడు ఖాజా విరాసత్‌అలీ, కూరాకుల సాయిబాబా, శిలసారం ప్రవీణ్, రియాజ్, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

**పోలీసుల బందోబస్తు**

హోంమంత్రి మహ్మూద్‌అలీ పర్యటన సందర్భంగా గజ్వేల్ పట్టణంలో ఎసిపి రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. బందోబస్తులో సిఐ వీరప్రసాద్, ఎస్ఐ నరేష్, కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య బలోపేతానికి పల్లె దవాఖానలు

**-55 మంది వైద్యుల నియామకం**

**-డిఎంఆండ్‌హెచ్‌లో డాక్టర్ గాయత్రి దేవి**

**సంగారెడ్డి టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త:** ప్రజలకు స్థానికంగా మెరుగైన వైద్యం అందించి ఆరోగ్య బలోపేతం కొరకు జిల్లా వ్యాప్తంగా పల్లె ధవాశానాలను ఏర్పాటు చేసి55మంది వైద్యలను అందుబాటులో పెట్టినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ గాయత్రి దేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొనసాగుతన్న పల్లె ధవాఖానల్లో 55 మంది వైద్యులను నియమించగా అందులో 7గురు ఎంబిబిఎస్ అహ్వత పొందిన డాక్టర్లు ఉండగా 48 మంద ఆయూస్ వైద్యులు ఉన్నారన్నారు. ఆయూష్ డాక్టర్లకు రానున్న మూడున్నర నెలల పాటు శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణలో భాగంగా గురువారం వైద్యులకు ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జిల్లా ఆస్పత్రిలో భోధనాసుపత్రుల్లో నిర్వహించే సేవలపై శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ పూర్తి చేసుకున్న వైద్యులు పల్లె ధవాఖానల్లో వైద్య సేవలు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్యం బలోపేతం చేయడమే లక్ష్యంగా పల్లే ధవాఖానాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు శశాంత్ దేశ్‌పాండే, ఆర్‌ఎంఓ డాక్టర్ పద్మావతి, డాక్టర్ రవికుమార్, జిల్లా ప్రోగ్రామం అధికారి సిద్దార్థ్ పాల్గొన్నారు.



వైద్యులకు సూచనలు చేస్తున్న డిఎంఆండ్‌హెచ్‌ఓ గాయత్రిదేవి

# ధరణి పోర్టల్ రద్దు కోసం కాంగ్రెస్ పార్టీ ధర్నా

**నిజాంపేట, నవంబర్ 24, ప్రభాతవార్త :** ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లింగంగౌడ్ మాట్లాడుతూ రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం 12 గంటలు కూడా సరఫరా చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని, రైతు రుణమాఫీ అని అధికారంలోకి వచ్చి ఏ ఒక్క రైతుకు రుణమాఫీ చేయకపోవడం దుర్మార్గకరమన్నారు. రైతులను రాజు చేస్తానని అన్నా ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడేదని మండిపడ్డారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ భరోసాగా ఉంటుందని వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని లేని పక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నసీరుద్దిన్, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మధుసూదన్‌రెడ్డి, బాగుల్‌గౌడ్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

**టేక్మాల్‌లో...**

**టేక్మాల్, నవంబరు 24, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు మండల టేక్మాల్ చౌరస్తాలో గురువారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మ రమేష్, కోప్షన్ సభ్యులు మజార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ఎన్నికల్లోనప్రజలకు ఇచ్చిన హామీలు మరిచిపోయి కాకమ్మ కబుర్లు చెబుతోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, అన్ని గ్రామాల్లో ఉన్న అసైండ్ భూములను అనుభవిస్తు వారికే పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని గద్దెదింపాలని డిమాండ్ అన్నారు. ధర్నా, స్థలానికి పోలీసులు వచ్చి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తున్నాయంటూ ధర్నా చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులను చేదర గొట్టారు. కార్యక్రమంలో నాయకులు మల్లారెడ్డి, సత్యనారయణ, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగయ్య, శివమల్లేశం, మల్లేశం, సంగమేశ్వర్‌గౌడ్, సేవ్యానాయక్, మహేశ్వర్‌రెడ్డి, సక్కు, రాజు, కిశోర్, వాణి, మంజులలు పాల్గొన్నారు.

**చిన్నశంకరంపేటలో...**

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ చిన్నశంకరంపేట మండల అధ్యక్షుడు పోతరాజు రమణ ఆరోపించారు. గురువారం చిన్నశంకరంపేటలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రెవంత్‌రెడ్డి పిలుపు మేరకు తెరాస పార్టీ ప్రజలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతి పత్రం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు ధరణి పోర్టల్‌లను రద్దు చేయాలని, రైతులకు ఏక కాలంలో లక్ష రుపాయల రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు 10 గంటల విద్యుత్తును అందిస్తూ, 24 గంటల విద్యుత్తు అందిస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు వస్తేనే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు గుర్తొస్తారని, దళితబంధు పేరుతో మరో మోసంతో ప్రజల ముందుకు వస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం కూడ అందించడం లేదని, ఏకకాలంలో లక్ష రుపాయల రుణమాఫీ అందిస్తాం అన్న కేసీఆర్ ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు. గతంలో హైదరబాదులో వరద బాదితులకు పదివేల రుపాయలు అందించి ఎన్నికల అనంతరం దాని ఊసే లేదని అన్నారు.తెరాస ప్రభుత్వం హాయాంలోకి రాగానే ఎమ్మెల్యేలు, మంత్రులు ఆస్తులను సంపాదించడంలో తిరిక లేకుండా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఇక తీరిక లేకుండా సంపాదించే పనిలో ఉన్న వారు ప్రజలను ఇంకేం పట్టించుకుంటారని అన్నారు. ఎస్.కొండాపూర్ లోని అటవీ రెవెన్యూ వివాదస్పద భూములు, పోడు భూముల రైతులకు న్యాయం జరిగేంత వరకు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన ఉండి పోరాడుతుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. అనంతరం తహసీల్దార్ రాజేశ్వర్‌రావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యంగౌడ్, సీనియర్ నాయకులు శ్రీమన్నారాయణరెడ్డి, అంజాగౌడ్, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, అక్బర్, మల్లేష్, నర్సింలు, యాదగిరి, రామస్వామి, శేఖర్, గోపాల్, మంగ్యా, వెంకట్, శ్రీనివాస్, పద్మారావు పాల్గొన్నారు.

**కొల్చారంలో...**

**కొల్చారం, నవంబర్ 24 ప్రభాతవార్త:** ధరణి పోర్టల్ రద్దుచేసి అర్హులైన రైతులకు పోడు భూముల పట్టాలు అందజేయాలని, రైతు రుణమాఫీ ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులగారి మల్లేశంగౌడ్, కౌడిపల్లి డివిజన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కొల్చారంలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్‌రావుకు కాంగ్రెస్ పార్టీ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగులగారి మల్లేశంగౌడ్, యెల్లుగారి శ్రీనివాస్‌రెడ్డి,మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ ఏకకాలంలో ప్రకటించాలని, ధరణి పోర్టల్ రద్దు చేసి, అర్హులైన రైతులకు పోడు భూముల పట్టాలను అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహేశ్వర్‌రెడ్డి, గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ యువత అధ్యక్షులు దర్జి రాజు, షాదుల్లా, జనార్ధర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, అనిల్, ఉపేందర్, మురళిపంతులు, మహేందర్‌రెడ్డి, శంకర్‌నాయక్, చిన్ననర్సింలు పాల్గొన్నారు.



కొల్చారంలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు



టేక్మాల్‌లో ధర్నా, రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



చిన్నశంకరంపేటలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాంగ్రెస్ నాయకులు



నిజాంపేటలో తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు



తహసీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళుతున్న కాంగ్రెస్ నాయకులు

## రైతుల క్షేమాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ ధర్నా

**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** పోడు సమస్యలను పరిష్కరించి భూ హక్కు పట్టాపాసుపుస్తకాలు అందచేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు గురువారం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. మండలలోని తహసీల్దార్ కార్యాలయంముందు మెదక్-బొడ్మట్‌పల్లి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. రోడ్డుపై కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించడంలో అటుగా వెల్లే వాహనాలు ఎక్కడివి అక్కడే ఆగిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ఆందళను విరమింప చేయించగా నాయకులు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ శ్రీకాంత్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద్‌నాయక్, పార్టీ జిల్లా అధికార ప్రతినిది శ్రీకాంతప్ప, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి నిటలాక్షప్ప, మెదక్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, ఏడుపాయల మాజీ చైర్మన్ నర్సింలు గుప్తా, నాయకులు, ప్రజాప్రతినిధులు ఎంపిటిసి సభ్యులు ఆకుల శ్రీనివాస్, రమేష్‌గౌడ్, సతీస్ అప్ప, ఎండి హలీం, నీరుడి సత్యనారాయణ, మధుసూధన్‌రెడ్డి, నాగరాజు, రాజశేఖర్, శ్రీధర్, మంగలి లక్ష్మణ్, విఠల్, ఎండి సిరాజ్ పాల్గొన్నారు.

## పల్లెల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**జడ్పీ డిప్యూటీ సిఇవో సభాషిణి**



గవ్వలపల్లి పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీచేస్తున్న డిప్యూటీ సీఈవో సుభాషిని

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** పల్లెల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,పల్లెలను పరిశుభ్రంగా ఉంచేందుకు అందరు సహకరించాలని జడ్పి డిప్యూటీ సీఈవో సుభాషిణి అన్నారు. గురువారం చిన్నశంకరంపేట మండల పరిధి కోర్విపల్లి,గవ్వలపల్లి గ్రామాలలోని పల్లె ప్రగతిలో భాగంగా నిర్వహించిన అభివృద్ధి పనులను పరిశిలించారు. ఈ పనులను పరిశిలించి ఈ గ్రామ పంచాయతీ యాప్‌లో అప్‌లోడ్ చేయడం జరుగుతుందన్నారు. కోర్విపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులను తనిఖీ చేసి,విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం వంటశాలను పరిశీలించారు.అలాగే గవ్వలపల్లి గ్రామంలోని వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, నర్సరీలను పరిశిలించారు. గవ్వలపల్లి డంపింగ్ యార్డు వద్ద చెట్లను పెంచాలని సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని, అవి ఎండిపోకుండా తగు జాగ్రత్తలు తిసుకోవాలని నర్సరీ నిర్వాహకులకు తెలిపారు. తడి చెత్త-పొడి చెత్తను వేరు చేసి గ్రామస్తులు పారిశుద్ధ కార్మికులకు సహకరించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఆమె వెంట ఎంపీడీవో గణేష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశం, సాయి కుమార్, రమేష్, నాయకులు యాదవరావు, ఫిల్డ్ అసిస్టెంటు భూమయ్య ఉన్నారు.

## భూ నిర్వాసితులకు చెక్కుల పంపిణీ



భూ నిర్వాసితులకు చెక్కులను అందిస్తున్న ఆర్ఐ శ్రీహరి

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు,కొండ పోచమ్మ సాగర్ నీటి పంపిణీ కాలువ భూ నిర్వాసితులకు చెక్కులను గురు వారం ఆర్ఐ శ్రీహరి పంపిణీ చేశారు. చిన్నశంకరంపేట మండల పరిధిలోని అంబాజీపేట, గవ్వలపల్లి గ్రామాలకు చెందిన 28 మంది రైతులకు 22.40లక్షల రుపాయల చెక్కులను అందించినట్లు ఆయన పెర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు యాదవరావు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దతల్లి ఆలయ నాలుగో వార్షికోత్సవం



చందంపేటలో పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని ఊరెగిస్తున్న భక్తులు

**మెదక్, నవంబర్ 23, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం, చందంపేట గ్రామంలోని శ్రీపెద్దమ్మ తల్లి దేవతా నాలుగవ వార్షికోత్స వాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నాలుగు రోజులపాటు నిర్వహించే ఆలయ ఉత్సవాలలో మొదటి రోజు గణపతి పూజ, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట చండీ హోమం నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామంలో ఊరెగింపు నిర్వహించారు.

## మన ఊరు మన బడి కార్యక్రమం పనులను పరిశీలించిన ఎంఇఓ బుచ్యానాయక్

**నర్సాపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లోని పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమాల అధ్వర్యంలో నడుస్తున్న పనులను గురువారం నర్సాపూర్ ఎంఇఓ బుచ్యానాయక్ సందర్శించి పరిశీలించారు. ఈమేరకు ఎంఇఓ బుచ్యానాయక్ తో పాటు పిఆర్ ఏఈ స్వామిదాస్ తో కలిసి మండలంలోని పలు గ్రామాలను సందర్శించి పనులను పరిశీలించడం జరిగింది. ఈమేరకు మండల పరిధిలోని రుస్తుంపేట ప్రాథమిక పాఠశాల, మూసాపేట ప్రాథమికోన్నత పాఠశాల, బంజారా నగర్ ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాల, జక్కపల్లి ప్రాథమిక పాఠశాలలను వారు పర్యటించి ఈ పాఠశాలలో నడుస్తున్న మన ఊరు మనబడి కి సంబందించిన పనులను వారు పరిశీలించారు. కాగా బంజారా నగర్ లోని పాఠశాలలో ఈజీఎస్ క్రింద నిర్మిస్తున్న పాఠశాల ప్రహరీ గోడను పరిశీలించి ఈ పనులు చురుకుగా సాగుతున్నందున వారు ఈ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ బుచ్యానాయక్, ఏఈ స్వామిదాస్ లతో పాటు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్ ఉపాధ్యాయులు కిరణ్, తదితర ఉపాధ్యాయుల పాల్గొన్నారు.



పొలం కుంట నిర్మాణం చేపడుతున్న దృశ్యం

## పొలం కుంటల నిర్మాణం

**కొల్చారం, నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గురువారం బాల వికాస సేవ సంస్థ ఆధ్వర్యంలో పెర్నాడ్ రికార్డ్ ఇండియా వారి సహకారంతో పొలం కుంటల నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ హాజరై పొలం కుంటల నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాల వికాస ప్రతినిధి బుర్ర విక్రమ్ మాట్లడుతూ 80 లక్షల వ్యయంతో 75 పొలం కుంటలు, 75 బోర్ రీచార్జిలు, చెరువు పూడిక తీయడం, వర్షపు నీటి ఒడిసిపట్టి భూమిలోకి ఇంకే విధంగా నిర్మాణం చేయుటకు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ సదావకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని సూచించారు. పొలం కుంటల నిర్మాణం వల్ల పంట చేనులోని నీరు వృధా పోనివ్వకుండా వాలు ప్రాంతంలో పొలం కుట నిర్మాణం చేసుకుంటే ఆ నీరు అ గుంతలోకి వస్తుందని, దీనివల్ల మూడు ఎకరాలలోపు తేమ శాతం ఉంటుందన్నారు. అలాగే ఈ గుంత ద్వారా బావి, బోరులో భూగర్భ జల మట్టం పెరుగుతుందని, అంతేకాకుండా పొలం కుంటోని నీరు పంట పొలాలకు పారించుకోవచ్చన్నారు. 25 వేల ఖర్చుతో ఒక్క పొలం కుంట నిర్మాణం చేయుటకు బాల వికాస స్వచ్ఛంద సంస్థ ముందుకు రావడం జరిగిందని, అదేవిధంగా గ్రామ పంచాయితీ బోర్లు, రైతు వ్యవసాయ బోర్ల రీచార్జి, చిన్న వాగులపై రెండు చెక్‌డ్యాంల నిర్మాణం చేయుటకు బాల వికాస వారు తగిన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ప్రతినిధులు ఎం. రవికుమార్, వై. దినేష్, గ్రామ సర్పంచి ఉమారాణి శ్రీకాంత్, ఉప సర్పంచి సీహెచ్. సురేష్, హన్మంతరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ఈకెవైసి చేయించుకోవాలి : ఏడిఎ

**నర్సాపూర్, నవంబర్ 24 .ప్రభాతవార్త:** ప్రదాని మోడి రైతులకు ఇస్తున్న పంట డబ్బులు రాని రైతులు ఈకెవైసి చేయించుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఎ సురేఖ తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి మోడి రైతులకిస్తున్న డబ్బులు ఈకెవైసి చేయించకుంటేనే వచ్చాయని తెలిపారు. ఈమేరకు కొందరు రైతులు సకాలంలో ఈకెవైసి చేయించకోక పోవడంతో వారికి మోడి డబ్బులు వారి కాతాలో జమ కాలేదన్నారు, కాగా ప్రస్తుతం ఈకెవైసి చేయించుకోని రైతులు తప్పక ఈకెవైసి చేయించుకోవాలన్నారు.రైతులు తమ సమీపంలోని మీ సేవా కేంద్రాలకు వెళ్లి ఆధార్ కార్డు ,ఫోన్ తీసుకెళ్లి ఈకెవైసి చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈనెల 30 వరకు చివరి తేదీ అయినం దున ఈ చివరి అవకాశాన్ని రైతులందరు సద్వినియోగం చేసుకోని మోడి డబ్బులు పొందాలని ఏడిఎ సురేఖ సూచించారు.



మాట్లాడుతున్న వెంకటరమణారావు

## నర్సాపూర్‌లో టిడిపిని బలోపేతం చేస్తా

**నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెంకటరమణారావు**

**నర్సాపూర్, నవంబర్ 24, ప్రభాతవార్త:** నర్సాపూర్ నియోజక వర్గంలో టిడిపిని బలోపేతం చేస్తానని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ హెచ్.వెంకట రమణారావు పేర్కొన్నారు. గురువారం నర్సాపూర్‌లోని సాయికృష్ణా గార్డెన్‌లో ఆయన మాట్లాడుతూ టిడిపి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ బుధవారం తనకు నియామక పత్రాన్ని అందజేశారని తెలిపారు.తనపై నమ్మకంతో నియోజకవర్గ ఇంచార్జీగా నియమించినందుకు గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేస్తానన్నారు. త్వరలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రానున్న ఎన్నికల్లో నర్సాపూర్ నియోజకవర్గంలో టిడిపి జెండాను ఎగుర వేయడమే తన ధ్యేయమన్నారు. తనను నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించినందులకు రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొండికుమార్, సంతోష్‌గుప్త, భూమేశ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా కళా ఉత్సవం

**వికారాబాద్ నవంబర్ 24, ప్రభాతవార్త :**

క న్నుల పండువగా కళా ఉత్స వం జిల్లా విద్యాశాఖ అధ్వర్యంలో జిల్లాస్థాయి కళా ఉత్స వ పోటీలు,గురువారం నాడు డైట్ కాలేజ్ వికారాబాద్ లో నిర్వహించారు. చిత్రలేఖనం,జానపద నృత్యాలు, శాస్త్రియ నృత్యాలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి తెలిపారు.జిల్లాలోని వివిధ మండలాల నుండి 45, మంది ఎంపిక చేయబడిన విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారిని రేణుకాదేవి, మాట్లాడుతూ.. విద్యార్థి దశలో చదువుతో పాటు కళలలో కూడా ప్రావీణ్యం సంపాదించాలి. విద్యార్థి సమగ్ర అభివృద్ధి సాధించడమే విద్య యొక్క పరమ లక్ష్యం అని అన్నారు. అనంతరం నిర్వాహ కులు సెక్టరి యల్ అధికారి రవికుమార్ మాట్లాడుతూ పనిలో శ్రమలో అలసినపుడు కళలు సాంత్వన ఇస్తాయి. అలాగే విద్యార్థులకు ఒత్తిడిని తగ్గించడానికి కళలు సాయ పడతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా గోపాల్ ఓఇవీ -నవాబ్‌పేట, మోమిన్‌పేట్ శ్రీ.ఏ.వీరకాంతం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ.ఎస్.మల్లేశం, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ.చిన్నికృష్ణ, ప్రధానో పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో ఎంపిక అయిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు.

## స్వయం సహాయక ఉత్పత్తులకు భలే ఆదరణ

**పాపన్నపేట, నవంబరు 24,ప్రభాతవార్త:** మహిళా సంఘాలు, స్వయం సహాయక సంఘాల బాధ్యులు చేస్తున్న ఉత్పత్తులకు భలే ఆదరణ లభిస్తోందని ఏపియం సాయిలు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో నిర్వహిస్తున్న సరస్ 2022 మేళకు మండల కేంద్రమన పాపన్నపేట నుంచి 2 యూనిట్లను మేళాకు పంపామన్నారు. మెదక్ జిల్లా నుంచి 4 యూనిట్లు మేళాలో పాల్గొంటే అందులో పాపన్నపేట నుంచి 2 యూనిట్లు (పాపన్నపేట, యూసూఫ్‌పేట) పాల్గొన్నాయన్నారు. మేళాలో మండలం నుంచి పాల్గొన్న యూనిట్లకు ఆదారణ బలేగా వచ్చిందన్నారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ప్రతాప్‌రెడ్డి

**వర్గల్, నవంబరు 24 (ప్రభాతవార్త):** మండలంలోని సింగాయిపల్లి గ్రామానికి చెందిన తాటిచెట్టు నర్సింలు అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడు నర్సింలుకు భార్యతో పాటు ఒక కూతురు ఉన్నారు. ప్రతాప్‌రెడ్డి వెంట వర్గల్ వైస్ ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ సంగీత వేణుగోపాల్‌రావు ఉన్నారు. అలాగే మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామానికి చెందిన బొమ్మల రమేష్ మృతిచెందగా ఈ విషయం తెలుసుకున్న ప్రతాప్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

కుట్టుమిషన్, మగ్గం వర్క్ నేర్చుకున్న

### మహిళలకు సర్టిఫికెట్స్ అందజేత



మహిళలకు సర్టిఫికేట్స్ పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ మేఘమాల

**కొల్చారం, నవంబర్ 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలో గురువారం తెలంగాణ స్కిల్ డెవలప్‌మెంట్‌లో భాగంగా కుట్టు మిషన్, మగ్గం వర్క్ నేర్చుకున్న మహిళలకు జెడ్పీటీసీ ముత్యంగారి మేఘమాల సంతోష్ కుమార్ చేతుల మీదుగా సర్టిఫికేట్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాలు

**కొడంగల్, నవంబర్ 24 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిభాపూలే గురుకుల పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఇంచార్జ్ ఎం.లక్ష్మణ్‌రావు, ప్రిన్సిపాల్ ఎం.శంకర్‌బాబులు మాట్లాడుతు విద్యార్థులు విద్యతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు దోహదపడుతాయన్నారు.విద్యార్థుల విద్యాబివృద్ధికి అవసరపడే పుస్తకాలతో పాటు విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ,ఉపాధ్యాయేతర బృంధంతో పాటు విద్యార్థులు పాల్గొని విజయవంతం కావడం జరిగిందన్నారు.

# తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

**నేను ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదు**

**పిడిచెడ్‌లో అర్హులైన వారికే డబుల్ ఇళ్లు పంపిణీ**

**-జెడ్‌పిటిసి పంగ మల్లేశం**

**గజ్వేల్, నవంబరు 24 (ప్రభాతవార్త):** సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరు చేసినట్లు గజ్వేల్ జెడ్‌పిటిసి పంగ మల్లేశం పేర్కొన్నారు. గురువారం సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిడిచెడ్ గ్రామంలో బిజెపి నాయకులు తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, డబుల్ బెడ్ రూంల మంజూరు విషయంలో గ్రామానికి చెందిన ఒకరి వద్ద రూ.లక్ష తీసుకున్నట్లు ఓ సోషల్ మీడియాలో వచ్చిందని, నాపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఎవరి వద్ద డబ్బులు తీసుకోలేదని ఆయన పేర్కొన్నారు. మా గ్రామంలో 19 మందికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళు మంజూరయ్యాయని, 19 ఇళ్ళకు గానూ సుమారు 40 మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకున్నారని, అధికారులు, గ్రామ పెద్దల సమక్షంలోనే 19 మంది లబ్దిదారులను ఎంపికచేసి వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్ళను అందించామన్నారు. గ్రామంలో ఉండే బిజెపి నాయకులు తనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, మిగతా లబ్దిదారులకు సైతం ఇల్లు కట్టుకునేందుకు సిఎం కెసిఆర్, మంత్రి హరీశ్‌రావుల సహకారంతో రూ.3 లక్షలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. కొన్ని మీడియా ఛానల్‌లు రూ.లక్ష తీసుకున్నట్లు ప్రచారం చేశారని, నాపై ఆరోపణలు చేసిన వారిపై న్యాయస్థానంను ఆశ్రయిస్తానని తగిన బుద్ది చెప్తానన్నారు. గ్రామంలో పారదర్శకతతోనే డబుల్ బెడ్‌రూం ఇళ్ళను లబ్దిదారులకు అందించామన్నారు. నేను లక్ష రూపాయలు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. ఆయన వెంట పిడిచెడ్ మాజీ సర్పంచ్ పిట్ల రాములు, 19 మంది డబుల్ బెడ్‌రూం లబ్దిదారులు ఉన్నారు.



మాట్లాడుతున్న జెడ్‌పిటిసి పంగ మల్లేశం

## ఆటోలను ఢీకొన్న కారు..ఇరువురికి గాయాలు

**పాపన్నపేట, నవంబరు 24, ప్రభాతవార్త:** ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో ఇరువురు గాయాలకు గురైన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ తండా శివారులో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... పాపన్నపేట నుంచి మెదక్ పట్టణానికి ప్రయాణీకులను తరలిస్తున్న ఆటోను దెరుగా వస్తున్న వ్యాగన్ ఆర్ కారు ఢీకొంది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన సంతోష్, దుర్గమ్మ, మిన్‌పూర్ సంతోష్‌లకు తీవ్రంగా గాయాలు కాగా లక్ష్మయ్య, టింకు, పోచయ్యలకు స్వల్ప గాయాలయ్యాయన్నారు. 108 వాహనంలో క్షతగాత్రులను మెదక్ ఏరియా ఆస్పత్రికి స్థానికులు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



రోడ్డు ప్రమాదలో నుజ్జునుజ్జయిన ఆటో, గాయపడిన వ్యక్తి


ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని కలిసిన ఐనాపూర్, రసులాబాద్ గ్రామస్థులు

## బాధితులకు జనగామ ఎమ్మెల్యే భరోసా

**కొమురవెల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్, రసులాబాద్ గ్రామాలకు చెందిన ప్రజలు గురువారం జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కలిశారు. గతంలో సర్వే నంబరు 213 లో రెండు ఎకరాల 20 గుంటల భూమిని ఇండ్ల స్థలాల కోసం పేదవారికి అప్పటి అధికారులు కేటాయించి సుమారు 70 మందికి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చారని ఎమ్మెల్యేకు వివరించారు. కొంతమంది రియల్ వ్యాపారులు పేదలకు కేటాయించిన భూమిని అమ్ముకునేప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పందిస్తూ పట్టా సర్టిఫికెట్లు ఉన్న రెండు గ్రామాల ప్రజలు తమకు కేటాయించిన స్థలాలలో ఇండ్లు నిర్మించుకోవాలన్నారు. ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని తాను ఉన్నానని భరోసా ఇచ్చారు. అధికారులతో మాట్లాడి ఇళ్ల స్థలాలను మీకే కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో రసులాబాద్ సర్పంచ్ పచ్చిమడ్ల స్వామిగౌడ్, ఐనాపూర్ మాజీ సర్పంచ్ వేములవాడ ప్రమీల, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు భూపతి విజయ, రాములు, సలీం, బాలకృష్ణ, వజ్రమ్మ, యాదలక్ష్మీ, నరసమ్మ, కలమ్మ, మల్లేశం, కిరణ్ పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం
## విద్యా మహాసభలను విజయవంతం చేయండి : కాల్వ సురేష్


వడ్డేపల్లిలో కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**రాయపోల్, నవంబరు 24, ప్రభాతవార్త :** వికారాబాద్‌లో డిసెంబర్ 10, 11వ తేదిలలో జరిగే ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం 2వ రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయాలని సిద్దిపేట జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు కాల్వ సురేష్ అన్నారు. గురువారం రాయపోల్ మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో కరపత్రాలను ఆవిష్కరించి సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, హేమచందర్, కెమ్మసారం రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించండి
**-మంత్రిని కలిసిన ఎంపిపి, ఎంపిటిసిలు**


మంత్రి హరీశ్‌రావుతో ములుగు మండల ఎంపిపి, ఎంపిటిసిలు

**ములుగు, నవంబరు 24 (ప్రభాతవార్త):** ఎంపిపి కోటా కింద నిధులు కేటాయించి గ్రామాలు మరింత అభివృద్ధి అయ్యేవిధంగా కృషి చేయాలని ఎంపిపి, ఎంపిటిసిల బృందం రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కోరారు. గురువారం ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ములుగు మండల ఎంపిపి, ఎంపిటిసిలు మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లో గల తన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధి కోసం మండలంలోని ఎంపిటిసిలకు అధిక నిధులు కేటాయించి తోడ్పాటు అందించాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసిలు మధుసూదన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, బొడ్డు ప్రవీణ్, నాయకులు అంజన్‌గౌడ్, కొన్యాల బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఫ్ మార్కెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి


మార్కెట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్, నవంబర్24 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో నూతనంగా నిర్మించిన బీఫ్ మార్కెట్‌ను ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. అనంతరం కూరగాయల మార్కెట్‌ను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అలాగే నూతన మార్కెట్ భవనాన్ని పరిశీలించిన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెల్ల మల్లికార్జున్‌గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎం. గంగాధర్, ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, కమీషనర్ జానకిరామ్, కౌన్సిలర్లు ఆర్‌కె. శ్రీనివాస్, సమీయోద్దీన్, బొద్దుల రుక్మిణి కృష్ణ, గౌస్ కురేషి, మైనార్టీ నాయకులు ఉమర్, ముజీబ్, జుబ్బేర్, ఆమెర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థల మార్పిడి మెదక్ ప్రజల విజయం
**-టిపిసిసి ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**

**మెదక్ మున్సిపాలిటీ, నవంబర్ 24 ప్రభాతవార్త:** సమీకృత మార్కెట్‌కు స్థలాన్ని జూనియర్ ప్రభుత్వ బాలుర కాలేజీలో కేటాయించడంపై జరిగిన ఆందోళనలతో భయపడ్డ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మరోచోట స్థలం కేటాయింపునకు అంగీకరించారని టిపీసీసీ ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ స్థల మార్పిడి ముమ్మాటికీ మెదక్ ప్రజల విజయమేనని వెల్లడించారు. విద్యార్థులు, మెదక్ పౌర సమాజంతో పాటు తాను హైకోర్టులో వేసిన కేసులతో మెదక్ జూనియర్ కళాశాలలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణాన్ని నిలిపివేశారని గుర్తు చేశారు. సిద్దిపేట నేత పెత్తనానికి తలొగ్గి మెదక్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే సహించబోమని హెచ్చరించారు. ప్రజల సంక్షేమం కోరితేనే అభివృద్ధిగా గుర్తిస్తామని, లేకపోతే అది విధ్వంసం అభివృద్ధిగా పరిగణించాల్సి వేస్తుందన్నారు. మెదక్ జిల్లాలో మంత్రి హరీశ్‌రావు పెత్తనంతో విధ్వంసకర అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు ఇరిగేషన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడానికి స్వాగతిస్తున్నామని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా పాత మార్కెట్‌లో ఆగిపోయిన రైతు బజార్ పనులపై దృష్టి పెట్టాలని కోరారు. గత ఎనిమిదేళ్లుగా రైతు బజార్ పనులు మరుగున పడ్డాయని, ఇది మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నిర్లక్ష్యానికి ప్రతీక అని ఆయన అభివర్ణించారు. మెదక్ ప్రజలు ఆత్మగౌరవం కోసం ఇదే స్ఫూర్తితో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.


నారాయణరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో
వినతి పత్రం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు పూజల హరికృష్ణ


చిన్నకోడూరులో ధర్నా చేస్తున్న
కాంగ్రెస్ నాయకులు దరిపల్లి చంద్రం, సూర్యవర్మ తదితరులు


భూంపల్లిలో రోడ్డుపై బైటాయించి ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# జిల్లాలో హోరెత్తిన కాంగ్రెస్ నిరసన

## తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు.. వినతిపత్రాల అందజేత

**సిద్దిపేట,ప్రభాతవార్తప్రతినిధి/చిన్నకోడూరు/ నంగునూర్/ మిరుదొడ్డి/కొండపాక, నవంబర్ 24,ప్రభాతవార్త:**

భూమి, వ్యవసాయ సమస్యలు పరిష్కరించడంతో పాటు ధరణి వెబ్‌సైట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలోని ఆయా మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ఆ పార్టీ శ్రేణులు గురువారం ధర్నాలు చేశారు. తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేపట్టి రాష్ట్రప్రభుత్వానికి, ధరణికి వ్యతిరేకంగా నినాదాలు మార్మోగించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయాల్లో పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందించారు. మొత్తం మీద జిల్లాలో టిపిసిసి పిలుపు మేరకు చేపట్టిన ధర్నా కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయి.

**చిన్నకోడూరులో...**

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధరణి వెబ్‌సైట్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాచేపట్టారు. ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, డీసీసీ ఓబీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ పాల్గొని మాట్లాడారు. రైతులకు నష్టం కలిగిస్తున్నా ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరణి పోర్టల్‌తో ఎంతోమంది రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్రం ఏర్పడే వరకు భూమి రికార్డుల నిర్వహణ పూర్తిగా చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అధీనంలో ఉండేవని ప్రస్తుతం పూర్వ విధానాన్నే అమలు చేయాలన్నారు. 2006లో తెచ్చిన అటవీ భూమి హక్కు చట్టం ప్రకారం అందరికీ భూమి హక్కు కల్పించాలన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు కౌలు రైతులకు వర్తింపచేయాలన్నారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు నర్సింహరెడ్డి, ముద్దం లక్ష్మీ, దాస అంజయ్య, మిట్టపల్లి శంకర్, నర్సవ్వ, శ్రీనివాస్, చిరంజీవి, ఎల్లయ్య, పోచమల్లు, తిరుపతిరెడ్డి, మధు, రాజేష్, సంతోష్, చంద్రశేఖర్, వినోద్, వెంకట్‌రెడ్డి, అజ్జుయాదవ్, మహేష్ పాల్గొన్నారు.

### ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి
**టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ**

రాష్ట్ర సర్కారు అమలుచేస్తున్న ధరణిపోర్టల్‌తో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని..రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని టిపిసిసి అధికార ప్రతినిధి పూజల హరికృష్ణ అన్నారు. నారాయణరావుపేట మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల ఎకరాల భూముల వివరాలు దరణిలో కనిపించడం లేదన్నారు. ధరణితో ప్రభుత్వం రైతులకు తీరని అన్యాయం చేస్తుందన్నారు. రైతు రుణ మాఫీ చేయడంతో పాటు అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. రైతులకు అండగా నవంబర్ 30న నియోజకవర్గస్థాయిలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 5న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టడం జరుగుతుందన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటూ పోరాటం చేస్తుందన్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బబేష్, శ్రీనివాస్, మహిపాల్‌రెడ్డి, రాజేష్‌గౌడ్, నరేష్, నాగర్జున, కనకయ్య, వహాబ్, అజ్మత్,శివకుమార్, సాయిప్రతాప్, లక్ష్మణ్, రైతులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**

కాంగ్రెస్ పార్టీ నేత డాక్టర్ పన్యాల శ్రవణ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మిరుదొడ్డిలో ఆ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చెన్నై భూపాల్‌గౌడ్, ఎం.డి.ఏదుల్, భాస్కర్, యాదగిరి, బాలగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**భూంపల్లి-అక్బర్‌పేటలో...**

కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పిలుపు మేరకు రైతు సమస్యలపై మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి అనంతరం రోడ్డుపై బైటాయించి నిరసన చేపట్టారు. రైతులకు రుణ మాఫీ చేయాలని ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాతూరి వెంకటస్వామి, నారాయణ, నర్సింలు, బాలుయాదవ్, యాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి, యాదగిరి,తరుణ్, స్వామి, నాగరాజ, రమేష్, బాలరాజుగౌడ్,కనకయ్య, సతీష్, బాబు, స్వామి, చందు, బాబు, శివ, ఎల్లయ్య, చంద్రయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**నంగునూర్‌లో...**

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పెట శంకర్ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన చేపట్టారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు.ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా రైతులను, ప్రజలను టిఆర్ఎస్ సర్కారు ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటాలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు యాదగిరి, రమేష్,యాదగిరి, నాగరాజు, రాజేశ్వర్, కిషన్, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, రమేష్ పాల్గొన్నారు.

**కొండపాకలో...**

కొండపాక మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విరిపాక శ్రీనివాస్‌రెడ్డి ఆధ్యరంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. ధరణి పోర్టల్‌ను రద్దు, రైతు రుణ మాఫీ చేయాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు లింగారావు, వీరేశం, కొమ్ము మల్లికార్జున్, చిరంజీవులు, ఎరుపుల మల్లేశం, వెంకట్‌గౌడ్, హరీష్, రాజు, నారాయణ, బాబు, అరిఫ్, ప్రభాస్, భాను, సిద్ధూ,, కనకయ్య, తిరుపతి, రవీందర్ పాల్గొన్నారు.


ఎంపి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి శ్రేణులు

## ఎంపి దిష్టిబొమ్మ దహనం

**మిరుదొడ్డి, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని చెప్యాల గ్రామంలో బిజెపి దళిత మహిళా సర్పంచ్‌ని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అవమానపరచడమే కాకుండా ప్రొటోకాల్ పాటించనందుకు నిరసనగా బిజెపి మండల అధ్యక్షులు దేవరాజు ఆధ్వర్యంలో గురువారం ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు రోశయ్య, మల్లేశం, భిక్షపతి, శ్రీనివాస్‌రెడ్డి, రాములు, నందురెడ్డి, నిఖిల్, నర్సింలు, గిరీష్, భాను, రాజు, నారాయణరెడ్డి, స్వామి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
**ఎఎంసి చైర్మన్ వనితరవీందర్‌రెడ్డి**


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వనితరవీందర్‌రెడ్డి తదితరులు

**చిన్నకోడూరు, నవంబర్ 24, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎఎంసి చైర్మన్ కొండం వనితరవీందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దకోడూరు, చిన్నకోడూరు, మైలారం, అల్లీపూర్, కిష్టాపూర్, మాచాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె గురువారం పరిశీలించారు. మంత్రి హరీష్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ అదేశాల మేరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే సమయంలో ఆరబెట్టి తేవాలన్నారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎఎంసి డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు మేడికాయల వెంకటేశం, కాముని ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, కీసర పాపయ్య, ఎపిఎం మహిపాల్, లింగమూర్తి, బాబు, రాజాభాయ్, కవిత, సాయన్న, శారదారమేష్, జమున ఎల్లయ్య, వెంకన్న, పోచయ్య, తీపి వెంకటరెడ్డి, కంభాల చంద్రశేఖర్, పున్నం సురేష్, ములకల కుంటయ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## శబరిమల ప్రధాన తంత్రిని సన్మానించిన రొండ మల్లారెడ్డి

**శివ్వంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త:** అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాసంగమం పూజా కార్యక్రమంలో భాగంగా ప్రముఖ వ్యాపారవేత్త, పూడూరు శ్రీహరిహర నందన అయ్యప్పస్వామి దేవాలయం ధర్మకర్త, ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రొండ మల్లారెడ్డి శబరిమల దేవస్థానం ప్రధాన తంత్రి బ్రహ్మశ్రీ కంఠారు మహేశ్వరుమోహనార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ అఖిల భారతీయ అయ్యప్ప ప్రచార ధర్మసభ కార్యక్రమానికి శబరిమల ప్రధాన తంత్రి రావడం గొప్ప విషయమని, ఆయనను కలవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన వెంట నాగేశ్వరరావు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం

**శివ్వంపేట, నవంబర్ 24 ప్రభాతవార్త:** మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బా మహేష్‌గుప్త పరామర్శించి రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అల్లీపూర్ గ్రామానికి చెందిన చింతకాయల చిన్నరాములు, చింతకింది యాదగిరి కుటుంబాలకు రూ. 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మహేష్ మృతి చెందగా దిక్కును కోల్పోయిన మృతుడి తండ్రి నర్ర పాపయ్యకు రూ. 5 వేలు అందజేశారు. మృతి చెందిన సువ్వ నర్సయ్య, పక్షవాతం వ్యాధితో బాధ పడుతున్న పిట్ల కిష్టయ్య కుటుంబాలకు 5 వేల చొప్పన ఆర్థిక సహాయం అందేశారు. గొప్ప మనస్సుతో బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ సభ్యులు మహేష్‌గుప్త మీ వెంట నేనున్నానంటూ ఆదుకోవడం పట్ల సర్పంచి పిట్ల సుగుణ శ్రీనివాస్‌తో పాటు గ్రామస్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పిట్ల సుగుణ శ్రీనివాస్, వార్డు సభ్యులు బైగని గోపాల్, దశరథ, స్థానిక నాయకులు నర్ర శ్రీనివాస్, పిట్ల భిక్షపతి తదితరులు ఉన్నారు.


అమ్మవారిక లక్ష రూపాయల విరాళం అందిస్తున్న దృశ్యం

## శ్రీసంతోషిమాత అమ్మవారి ఉత్సవ విరాట్
## వెండి మకర తోరణానికి రూ. ఒక లక్ష 116 విరాళం

**సిద్దిపేట రూరల్, నవంబర్ 24, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పటేల్‌పూర్ వీధిలోగల శ్రీ సంతోషిమాత దేవాలయంలో అమ్మవారి ఉత్సవ విరాట్ వెండి మకర తోరణం కోసం స్వర్గీయ బొమ్మెర సత్యనారాయణ జ్ఞాపకార్థం స్వర్గీయ జగన్నాథం తల్లి మనెమ్మ, కుటుంబీకులు సరోజన, సంతోష్‌కుమార్, దివ్య, ప్రవీణ్‌రూపా, శివకుమార్, లక్ష్మీప్రియలు ఆలయ చైర్మన్, పాలక మండలి సభ్యులకు గురువారం అలయంలో రూ. ఒక లక్ష 116 విరాళం అందించారు. ఈ సందర్భంగా అలయ పాలకమండలి చైర్మన్ మాంకాల నవీన్ కుమార్ మాట్లాడుతూ శ్రీ సంతోషిమాత అమ్మవారికి వెండి వస్తువుల కోసం శ్రీ సంతోషిమాత సేవా సమితి ఆధ్వర్యంలో సేకరిస్తున్న వెండిలో భాగంగా విరాళం అందించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మ వారి విరాట్ వెండి మకర తోరణం కోసం రూ. ఒక లక్ష 116 విరాళం అందించిన భక్తులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కొమురవెల్లి కళ్యాణి, గందె మాధురి, పోకల సంతోష్‌కుమార్, కాముని ప్రభాకర్, మాజీ చైర్మన్ కాచం కాశీనాథ్, తమ్మిశెట్టి వీరేశం, అర్చకులు మధుసూధన్,విజయ్, పాండే, భక్తులు చింత శ్రీనివాస్, ఉప్పల రాజు, సిబ్బంది శంకర్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలి..కాంగ్రెస్ నేతల నిరసన


తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**గజ్వేల్, నవంబరు 24 (ప్రభాతవార్త):** ధరణి పోర్టల్‌ను ఎత్తివేయాలని, రైతుల రుణమాఫీ ఏకకాలంలో చేయాలని గజ్వేల్ పట్టణంలో పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ధరణి వ్యవస్థ మూలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ధరణి పోర్టల్ ఎత్తివేసి గతంలో మాదిరిగానే రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏడు సంవత్సరాల క్రితం ఇచ్చిన మాట నిలబెట్టుకొని రైతులకు న్యాయం చేయాలని, ఒకే దఫాలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి ఇంతవరకు ఏ ఒక్కరికి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షుడు నేత నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాహిద్, అయిల మహేందర్, జిల్లా మల్లేశం, శివారెడ్డి, గుండు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి చేయూత

**కొండపాక, నవంబర్ 24, ప్రభాతవార్త :** ప్రతిభగల విద్యార్థి బైరోజు నితిన్ బిటెక్ సీఎస్ఈ చదువుతున్నారు. అతడు చదువుకు కావాల్సిన కంప్యూటర్ కొనలేని పరిస్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అనంతుల ప్రశాంత్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన ఆయన రూ.50 వేల విలువ చేసే ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం చదువుకి అడ్డు రాదన్నారు. భవిష్యత్‌లో పేద విద్యార్థులకు తన వంతు చేయూత అందిస్తానని తెలిపారు.

## సిఎం సహాయనిధి పేదలకు గొప్ప వరం : ఎంపిపి

**మర్కుక్, నవంబరు 24 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన బొమ్మ యాదగిరి, చిన్నబోయిని రాములు, నీరుడు శిరీషలు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సహాయ సహకారాలతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మ యాదగిరికి రూ.60వేలు, చిన్నబోయిని రాములుకు రూ.30వేలు, నీరుడు శిరీషకు రూ.45వేల చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు కృష్ణగౌడ్, గ్రామ అధ్యక్షుడు పిట్ల మహేష్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, తండ శ్రీనివాస్‌గౌడ్, బేతి మధుసూదన్‌రెడ్డి, జుట్టు సుధాకర్, మేకల శ్రీనివాస్, ఉప్పరి యాదగిరి, గోవర్ధన్, రాజు తదితరులు ఉన్నారు.


తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నేతలు

## తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

**వర్గల్, నవంబరు 24 (ప్రభాతవార్త):** రైతు అనుకూల ప్రభుత్వం అంటూనే సిఎం కెసిఆర్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నట్లు వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అట్ల సందీప్‌రెడ్డి, మాజీ ఎంపిపి బాగనోళ్ల మోహన్, కిసాన్‌సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదానందరెడ్డి విమర్శించారు. గురువారం వర్గల్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు కాంగ్రెస్ శ్రేణులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ సతీష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాల పొట్ట కొట్టేందుకే ధరణి పోర్టల్‌ను టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నేతలు రాజశేఖర్‌రెడ్డి, పొన్నాల నర్సారెడ్డి, రాజిరెడ్డి, రాజు పాల్గొన్నారు.

## నేడు కళ్యాణోత్సవ ఏర్పాట్లపై సమావేశం

**కొమురవెల్లి, నవంబర్ 24, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి జాతర బ్రహోత్సవాల సందర్భంగా ఈనెల 25న ఉదయం 10.30కి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధశాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆలయ పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ఈవో బాలాజీ, అర్చకులు మహాదేవుని మల్లికార్జున్‌లు తెలిపారు. జాతర ఏర్పాట్లపై నిర్వహించే సమన్వయ సమావేశంలో పాలక మండలి సభ్యులు, వివిధశాఖల అధికారులు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కెజిబివిల సమస్యలను పరిష్కరించాలి
**టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్**

**రాయపోల్, నవంబరు 24, ప్రభాతవార్త :** కెజిబీవిల సమస్యలను పరిష్కరించాలంటూ ఈ నెల 26వ తేదిన కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం చెల్లించాలన్నారు. కెజిబీవి సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అదే విధంగా ఉపాధ్యాయులను రాత్రి విధుల నుండి తొలగించి వారి స్థానంలో మ్యాట్రిషన్లను నియమించాలని, హెల్త్‌కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. శనివారం జరిగే నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.. ఆర్థిక సహాయం అందజేత

**మిరుదొడ్డి, నవంబర్ 24, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఖాజీపూర్ గ్రామంలో ఇటీవల విదు్యత్ షాక్‌తో మృతి చెందిన చుక్క రాజయ్య కుటుంబీకులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి గురువారం పరామర్శించారు.అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదుకునేలా చర్యలు తీసుకుంటమన్నారు. అయన వెంట మద్దుల శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, తరుణ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## హెచ్‌ఆర్‌పిఎం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నవీన్‌కుమార్

**గజ్వేల్, నవంబర్ 24 (ప్రభాతవార్త):** మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమ సంస్థ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గరిదాస్ నవీన్‌కుమార్‌ను నియమించారు. గత 23వ తేదీన హైద్రాబాద్‌లో హెచ్‌ఆర్‌పిఎం రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణపటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పజెప్పినందుకు ఈ సందర్భంగా నవీన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హెచ్‌ఆర్‌పిఎం సిద్దిపేట జిల్లా అధ్య క్షుడిగా భాస్కర్‌గౌడ్‌తో పాటు కార్యవర్గం ఏలూరు రాజు, జాయింట్ సెక్రటరీ కర్నాల గణేష్, మీర్జా అహ్మద్‌బేగ్, బైరగోని ప్రసాద్, వలబోజు రాజేష్, బ్రాహ్మండ్లపల్లి కృష్ణయ్యలను ఎన్నుకున్నట్లు నవీన్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఆర్‌పిఎం రాష్ట్ర బాధ్యులు సర్దార్ పుటం పురుషోత్తంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్వతం సతీష్, రాష్ట్ర హెల్త్ సెక్రటరీ ఇందిర ప్రియదర్శిని, రాష్ట్ర స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్యదర్శి పుప్పాల లక్ష్మీకాంతరావు, సహాయ కోశాధికారి కెఆర్.వినయ్ పాల్గొన్నారు.


నియామకపత్రం అందుకుంటున్న నవీన్



సీఎం రిలీఫ్ ఫండ్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## నిరుపేదలను పక్షపాతి టిఆర్ఎస్ ప్రభుత్వం

### జెడ్పీటీసీ కుమార్ గౌడ్

**గుమ్మడిదల, నవంబర్ 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఏదోరకంగా సహాయం చేస్తూ ప్రతి ఇంటినీ ఆదుకుంటుందని గుమ్మడిదల జెడ్పిటీసీ కుమార్ గౌడ్ తెలిపారు. గురువారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేతుల మీదుగా గుమ్మడిదల గ్రామానికి చెందిన ఎర్రోళ్ల దత్తాత్రేయకి 32 వేల రూపాయలను, మల్లేష్ యాదవ్ 26 వేల రూపాయలను సీఎం రిలీఫ్ ఫండ్ అందించారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి పేదవారికి వారి అవసరాన్ని బట్టి పథకాలు ఏర్పాటు చేస్తూ సంపూర్ణ సహకారం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం అది కేసీఆర్ వల్ల సాధ్యమైందని తెలిపారు. కెసిఆర్ సారథ్యంలో స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కమారు మూల గ్రామ కుటుంబానికి కూడా సహాయం అందిస్తున్న ఏకైక నాయకుడిని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**గుమ్మడిదల, నవంబర్ 24, ప్రభాతవార్త:** గుమ్మడిదల గ్రామంలోని ఆశన్నగారి రుక్కమ్మ, ఆశన్నగారి సత్తమ్మ, చిరుమని రమేష్ ఆకస్మిక మరణానికి గురైన సమాచారాన్ని తన సభ్యుల ద్వారా తెలుసుకున్న తెరాస జిల్లా యువనాయకులు, గుమ్మడిదల మాజీ ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తనవంతు ఆర్థిక సాయం చేసి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబానికి అన్ని విధాల ఆదుకునే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి జీవితంలో ఎనలేని ఆర్థిక ఇబ్బందులకు గురవుతారనీ తిరిగి ఆ కటుంబం నిలబెట్టుకోవాలంటే సమయం పడుతుందని వ్యక్తం చేశారు. కుటుంబంలో వ్యక్తిని కోల్పోవడం అంటే జీవితంలో ఒక పెద్ద దిక్కు కోల్పోవడం అని అన్నారు. వార్డు సభ్యురాలు, లిలిత, నాయకులు ఎర్రోళ్ల దత్తాత్రేయ, దాసరి ఆంజనేయులు యాదవ్, మేకల యాదగిరి, నర్సింగ్ సాగర్, అంబ రాములు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, సప్పటి భాస్కర్, జట్పట్ సురేష్, కొత్త కృష్ణ, కుంటి పెంటయ్య, చందు చారి, అజర్, శ్రీకాంత్ చారి, దీక్షిత్, ఎరుకల లక్ష్మయ్య, మల్లేషా, సత్తయ్య, రాములు, రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కనిపించని వైద్యులు

### సమయపాలన పాటించని వైద్య సిబ్బంది

### మీటింగుల పేరిట విధులకు డుమ్మా




అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తాళంవేసి ఉన్న దృశ్యం

**అల్లాదుర్గం, నవంబర్ 24, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సిబ్బంది సమయ పాలన పాటించడం లేదంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సమయసారిగా ఉండగా అల్లాదుర్గం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మధ్యాహ్నం 3 గంటలకే కేంద్రంకు తాళాలు వేసి జారకుంటున్నాడు. ఇదేంటని ప్రశ్నిస్తే మీటింగ్, ట్రెనింగ్ పేరిట, విధులకు డుమ్మా కొడుతున్నారని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమయానికి వైద్య సిబ్బంది కార్యాలయంలో ఉండటం లేదంటూ మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి ఆరోగ్య కేంద్రానికి విధిగా విధులకు హాజరయ్యే ప్రజలకు సేవలందించే విధంగా చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరాతున్నారు.

## చెరుకు నరకే యంత్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మనూర్, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని బాదర్గామ్ గ్రామంలో నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి చెరుకు నరికే యంత్రాన్ని ప్రారంభించారు. గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ మాలిపాటిల్ నాగప్ప పాటిల్, జడ్పీటిసి తనయులు నాగేందర్ కొనుగోలు చేసిన యంత్రాన్ని ఎమ్మెల్యే గురువారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఎమ్మెల్యే తనయ శ్రేయరెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్‌రావు, జడ్పీటిసి సభ్యులు నరసింహారెడ్డి, మనూర్ సర్పంచ్ శివాజీరావు పాటిల్, ఎంపిటిసి సభ్యులు రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే

**సంగారెడ్డి, నవంబర్ 24, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని మంజీరనగర్‌లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు చంద్రశేఖర్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొన్నారు.

## వార్డుమెంబర్ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళులు

**అల్లాదుర్గం, నవంబర్ 24, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండల బైరందిబ్బ గ్రామ తెరాస యువ నాయకులు వార్డ్ మెంబర్ ముప్పారం యాదగిరి గుడెంపోటుతో బుధవారం మరణించాడు. విషయాన్ని తెలుసుకున్న అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ తెరాసా నాయకులతో కలిసి గురువారం నాడు మరణించిన యాదగిరి స్వగ్రామానికి వెళ్ళి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యాదగిరి అంత్యక్రియలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటూ వారిని ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసానిచ్చారు. తెరాస మండల అధ్యక్షులు పల్లెగడ్డ నరసింహులు, నాయకులు కోరు మోని ప్రభు ఉన్నారు.

## అయ్యప్ప స్వాములకు ఆలయ ప్రాంగణంలో వసతి కల్పనకు కృషి

### అందోలు ఎమ్మెల్యే క్రాంతికిరన్

**సంగారెడ్డి, నవంబర్ 23, ప్రభాతార్త:** అయ్యప్ప దీక్ష చేస్తున్న స్వాములకు ఆలయ ప్రాంగణంలో వసతి కల్పనకు కృషి చేస్తానని అందోలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరన్ పేర్కొన్నారు. గురువారంనాడు జోగిపేటలోని అయ్యప్పస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంల 41రోజుల పాటు నిరాటంకంగా సాగుతుందని, ఇకపోతే ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంబడి మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, ఎంపిపి బాలయ్య, ఆలయకమిటి సభ్యులు పులుగు గోపి, టిఆర్ఎస్ నాయకులు డి.బి.నాగభూషణం, అల్లె శ్రీకాంత్, సార శ్రీధర్, లక్ష్మన్, నవీన్, చక్రపాణి, మహేష్‌యాదవ్, సుధాకర్‌గౌడ్, సత్యంలతోపాటు అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.

### గ్రీప్రో ఎకోలాబెల్ సర్టిఫికెట్‌ను సాధించిన మిక్స్ కాంక్రీట్ ప్లాంట్లు

గ్రీప్రో ఎకోలాబెల్ సర్టిఫికెట్‌ను నువోకోకు చెందిన ఆరు రెడీ మిక్స్ కాంక్రీట్ ప్లాంట్లు సాధించారు. మియాపూర్ (హైదరా బాద్)వైట్‌ఫీల్డ్ (బెంగళూరు, సనాతల్ (గుజరాత్) నోయిడా (ఉత్తరప్రదేశ్. గుర్గావ్ (హర్యానా)లో ఉన్నాయి. ఈ సందర్భం గా నువోకో విస్టాస్ కార్ప్ లిమిటెడ్ చీఫ్ స్ట్రాటజీ అండ్ మార్కె టింగ్ ఆఫీసర్ మధుమితా మాట్లాడుతూ తమ సంస్థ నుంచి వినూత్నమైన స్థిరమైన ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు.

# రైతుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## తహసీల్దార్ కార్యాలయాల ముందు కాంగ్రెస్ నాయకుల ధర్నా



జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**జిన్నారం, నవంబరు 24, ప్రభాతవార్త:** టిపిసిసి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రమైన జిన్నారం తహసీల్దార్ కార్యాలయం ముందు నాయకులు, రైతులు ధర్నా నిర్వహించారు. కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందుకునేందుకు కార్యాలయంలో అధికారులు ఎవరూ అందుబాటులో లేకోవడంతో తహసీల్దార్ కుర్చీకి నాయకులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు రవీందర్‌గౌడ్‌లు మాట్లాడుతూ కేసిఆర్ నిరంకుశ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయన్నారు. రైతులకు



హత్నూర తహసిల్దార్‌కు మెమోరాండం అందజేస్తున్న ధరణి పోర్టల్ బాధితులు

చేసిన హామీలను అమలు చేయడంతో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమయిందని ఆరోపించారు.

### ఖాళీ కుర్చీకి వినతి పత్రం

తహసీల్దార్ కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించినా అధికారులు కార్యాలయానికి చేరుకోకపోవడంతో నాయకులు ఖాళీ కుర్చికి వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గంగు రమేష్, మాజీ ఎంపిటిసి సభ్యులు వడ్డే కృష్ణ, బొల్లారం వైస్ ఎంపిపి అధ్యక్షులు అనీల్‌రెడ్డి, కాజిపల్లి బొల్లారం ఎంపిటిసి సభ్యులు, నాయకులు భార్గవ్, జయప్రకాశ్, సత్యానారాయణ, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నర్సింలు, ఆది మల్లేష్, పల్నాటి భాస్కర్, భవాని అశోక్, రాజు గౌడ్, సీతారం, నర్సింగరావు, శంకరయ్య, యనగండ్ల నరేందర్, రాజు లక్ష్మణ్, చంద్రయ్య, దిలీప్, పర్వతాలు, నట్నం శ్రీనివాస్, రవి శ్రీనివాస్ బాలరాజు, సంజీవ, జంగిరెడ్డి, కర్నాకర్‌గౌడ్, నాగరాజు, వడ్ల నరేష్, ఊట్లసాయిలు, రవిగౌడ్, శ్రీశైలం, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్‌లో..

**జహీరాబాద్, నవంబరు 24, ప్రభాతవార్త:** టిపిసిసి పిలుపు మేరకు మాజీ మంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గీతారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు గురువారం పట్టణంలోని రెవిన్యూ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఎన్నికల సందర్భంగా కేసిఆర్ చేసిన రైతులకు రుణమాఫీ, డ్రిప్, పోడు, నిషేధిత భూములు, ఇన్పుట్ సబ్సిడీ లాంటి అనేక సమస్యలు అమలుకు నోచుకోలేకపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి నరసింహారెడ్డి, చిరాగ్‌పల్లి సర్పంచ్ నర్సింహారెడ్డి, సత్వార్ సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు ఇమామ్ పటేల్, నాయకులు, ప్రజాప్రతినిధులు జి మల్లారెడ్డి, ఎస్ నర్సింలు, వాజిద్‌పటేల్, అంబి నాయక్, హన్మంత్‌రెడ్డి, ఎల్ శ్రీనివాస్, నారాయణ రాథోడ్, సోమశేఖర్, మల్లారెడ్డి, సామేల్, భూమ్‌రెడ్డి, అంజన్న, దిలీప్, కృష్ణ, ప్రభు, రాజ్‌కుమార్, సంగారెడ్డి పాల్గొన్నారు.

### హత్నూరలో..

**హత్నూర, నవంబర్ 24, ప్రభాతవార్త:** పిసిసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు గురువారం నాడు హత్నూర మండల కార్యాలయం ముందు ధరణి పోర్టల్ బాధితులు, రుణమాఫీ జరగని రైతు బాధితుల కోసం ధర్నా నిర్వహించి, తాహసిల్దార్ కు మెమోరాండం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హత్నూర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హత్నూర మండల కాంగ్రెస్



ఆర్డీఓ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పార్టీ అధ్యక్షులు కిష్టయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వరిగుంతం కృష్ణ, సాధునగర్ మాజీ సర్పంచ్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు సందీప్, ఎన్ఎస్ యు మెదక్ వర్కింగ్ ప్రెసిడెంట్ మణిదీప్, నర్సాపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ప్రసాద్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు శీను నాయక్, నర్సాపూర్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇంఛార్జ్ మల్లేశం, ఎన్ఎస్ యుఐ ఆంజనేయులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మాణిక్యం, గోవర్ధన్, అనిల్, వేణు, ఆగ్రోస్, అర్జున్ పాల్గొన్నారు.

### నారాయణఖేడ్‌లో..

**నారాయణఖేడ్, నవంబర్ 24 ప్రభాతవార్త:** పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నారాయణఖేడ్‌లో టీపీసీసీ సభ్యులు డాక్టరు పి.సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఖేడ్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టరు పి.సంజీవరెడ్డి మాట్లాడుతూ తెరాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణీ పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పేదలకు ఇచ్చిన భూములును వారికి ఇవ్వాలని అన్నారు. అటవీ భూములు 2006లో తెచ్చిన అటవీ భూముల హక్కుల చట్టం ప్రకారం అందరికి భూమి హక్కు కల్పించాలని అన్నారు. అనంతరం ఖేడ్‌లోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బయలు దేరి ఖేడ్ ఆర్డీఓ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పి. సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కె.భోజిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ దారం శంకర్‌సేట్, సర్పంచ్ నర్సింలు పాల్గొన్నారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, నవంబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాలతో రాష్ట్ర రైతులు అయోమయ పాలవుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. టిపిసిసి ఆదేశాల మేరకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్‌రెడ్డి సూచనల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరాములు ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుచ్చిరాములు మాట్లాడుతూ ధరణి పోర్టల్‌తో రైతులు ఆయోమయానికి గురవుతున్నారని, ప్రభుత్వ అమలు చేస్తున్న ధరణి పోర్టల్‌లో రైతులు దగా పడుతున్నారని, ప్రభుత్వం ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### జోగిపేటలో..

**జోగిపేట, నవంబర్ 23, ప్రభాతార్త:** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు గురువారంనాడు జోగిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పట్టణంలోని తహశీల్దారు కార్యాలయం ఎదురుగా వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్ మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణానికి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు చిట్టిబాబు, హరిక్రిష్ణగౌడ్ పాల్గొన్నారు.

### రామచంద్రాపురంలో..



తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

**సంగారెడ్డి, నవంబర్ 24, ప్రభాతవార్త:** ధరణి పోర్టల్‌తో రైతులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ గాలి అనిల్‌కు మార్ అన్నారు. గురువారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష లు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు గాలి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో రామచంద్రాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి, మండల రైతుల సమస్యలపై నిరసన వ్యక్తం చేసి, స్థానిక తాహసిల్దార్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మావీన్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ చిలకమర్రి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎల్ రవీందర్, అరుణ్ గౌడ్, హబీబ్ జానీ, పీటర్, శ్రీనివాస్‌రెడ్డి, గోవిందమ్మ, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దలో..

**నాగల్‌గిద్ద, నవంబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్ కిష్టయ్యకు కాంగ్రెస్ శ్రేణులు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యరావుపాటిల్ మాట్లాడుతూ టిపిసిసి అదేశాల మేరకు తహసీల్ ముందు నిరస వ్యక్తం చేశామన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్యరావు పాటిల్, ఎంపిటిసి సభ్యులు పండరినాథ్ పాటిల్ పాల్గొన్నారు.

### పుల్కల్‌లో..

**పుల్కల్, నవంబరు 24, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరనించాలని మండల కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్‌కు నాయకులు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, నాయకులు రామచందర్‌రెడ్డి, మాణిక్యం, మాణిక్యరెడ్డి, అంజయ్య, ఎంపిటిసి సభ్యులు దుర్గయ్య, కమల్‌రెడ్డి, సిడిఆర్ యువసేన నాయకులు విక్రమ్, నాగేష్, సాజిత్, ప్రశాంత్, విఠల్, భాస్కర్, లక్ష్మారెడ్డి, ప్రభు, శ్రీనివాస్ సింగూరు పాల్గొన్నారు.

### చౌటకూరు మండల కేంద్రంలో...

మండల కేంద్రమైన చౌటకూరులోని తహసీల్దార్ కార్యాలయం ముందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నత్తి దశరథ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వర్కల రమేష్, నాయకులు రామాగౌడ్ పంతులు, శ్రీను, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాము, నాయకులు రాజు, కైసర్ తదితరులు పాల్గొన్నారు.

### న్యాల్‌కల్‌లో..



జోగిపేటలో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**న్యాల్‌కల్, నవంబరు 24, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వెంటనే ఆపేయాలని డిమాండ్ చేస్తూ టిపిసిఇస ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ కమిటి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుండంగారి తిరుపతిరెడ్డిలు మాట్లాడుతూ ధరణితో రైతులు అయోమయానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, న్యాల్‌కల్, హ ద్నూర్ సొసైటీ చైర్మన్లు సిద్దిలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, నాయకులు శామేల్ పాల్గొన్నారు.

### మనూర్‌లో..

**మనూర్, నవంబరు 24, ప్రభాతవార్త:** రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌పాటిల్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు తహసీల్ ముందు నిరసన వ్యక్తం చేసి తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోరంచ నారాయాణ, ఎల్గోయి మాజీ సర్పంచ్ పండరిరావు, మాజీ ఎంపిటిసి సభ్యులు సాగర్, నాయకులు నర్సింహారెడ్డి, విద్యసాగర్‌రెడ్డి, రఘురాం పాటిల్, రాములు, రవి బోరంచ, సంగమేశ్వర్ మనూర్, తుకారం తదతరులు పాల్గొన్నారు.



మనూర్ తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గాలి అనిల్‌కుమార్



నాగల్‌గిద్దలో తహసీల్దార్ కిష్టయ్యకు వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



పుల్కల్‌లో ఉప తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు



న్యాల్‌కల్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేస్తున్న కాంగ్రెస్ నాయకుల దృశ్యం

## బోరు పనులు ప్రారంభం

**సదాశివపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:** పట్టణంలోని 12వ వార్డులో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, ప్రస్తుత చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి రాజు అధ్వర్యంలో గురువారం బోరు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.

### సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

**నారాయణఖేడ్, నవంబర్ 24 ప్రభాతవార్త:** పేదలకు అండగా సీఎం సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం నారాయణఖేడ్ మండల పరిధిలోని హన్మంత రావుపేట గ్రామానికి చెందిన మహేష్ భార్య ఇందిరా క్రాంతికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం సీఎం సహాయ నిధి కింద రూ.45,500.లుమంజూరయ్యాయి. అట్టి చెక్కును ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సర్పంచ్ దత్తు, తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కర్నూల్ యువకుడి మృతి

**న్యాల్‌కల్, నవంబరు 24, ప్రభాతవార్త:** పొట్టకూటి కోసం కర్నూల్ జిల్లా నుంచి మండలనానికి వచ్చిన యువకుడు రోడ్డు ప్రమాదంలో తిరిగిరాని లోకాలకు చేరిపోయిన సంఘటన బుధవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి ఎస్ఐ వినయ్‌కుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కర్నూల్ జిల్లా అస్సరి మండలం చొక్కనపల్లి గ్రామానికి చెందిన పలువురితో పాటు రాజు (32) తన భార్య బహాలక్ష్మితో కలసి మండలంలోని మిర్జాపూర్(ఎన్) గ్రామానికి పత్తి ఏరుటకు వచ్చారు. కూలీ పనిలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన రాయికోడ్ గ్రామానికి చెంఇన ఏసప్ప వ్యవసాయ పొలంలో పత్తిని ఏరుకుని ట్రాక్టర్ (టిఎస్ 15 ఇపి 3073)లో పత్తిని నింపుకుని ఏసప్ప ఇంటి వద్ద పత్తిని దించేసి అదే ట్రాక్టర్‌లో మిర్జాపూర్(ఎన్)కు వస్తున్న క్రమంలో రాత్రి 9.19 నిమిషా ప్రాంతంలో మిర్జాపూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని వాహనం ట్రాక్టర్‌ను డీకొంది. ప్రమాదంలో రాజు కింత పడిపోగా చికిత్స నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో చికిత్స అందుకుంటూ కానరానిలోకాలకు చేరిపోయాడన్నారు. ప్రమాదంలో బోయ వీరేశ్‌కు స్వల్ప గాయాలయ్యాయన్నారు. మృతుని భార్య మహాలక్ష్మి ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.



జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతి సమర్పిస్తున్న దృశ్యం

## పద్మశాలి శ్మశానవాటికకు దారి ఏర్పాటు చేయాలి

**సదాశివపేట, నవంబర్ 24, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణ శివారులోని సర్వే నంబర్ 62లో 9.16 ఎకరాల విస్తీరణంలో ఏర్పాటు చేస్తున్న ప్రైవేట్ వెంచర్ నుండి పద్మశాలీల స్మశానవాటికకు దారి ఏర్పాటుకు స్థలం ఇప్పించాలని పట్టణ చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింతా గోపాల్ గురువారం జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు సంఘం తరపున వినతి పత్రం సమర్పించారు. స్మశానవాటికను పట్టణంలోని నాలుగు వార్డులకు చెందిన పద్మశాలీలు వినియోగించుకుంటున్నారని తెలిపారు. లేని యెడల వెంచరు అనుమతులు ఆపగలరని ఈ సందర్భంగా కోరారు.

### ఐసిఐసి ప్రుసుఖ్ సమృద్ధి పథకం విడుదల

ఐసిఐసి ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ నూతన పార్టిస్పేటింగ్ పొదుపు పథకం ఐసిఐసి ప్రుసుఖ్ సమృద్ధి పథకం విడుదల చేసింది. ఇది వినియోగదారులకు గ్యారెంటీడ్ ప్రయోజనాలు, బోనస్ రూపంలో వృద్ధి అవకాశం వంటి ద్వంద్వ ప్రయోజనాలను అందిస్తుంది. పాలసీ కాల మొత్తానికి జీవిత బీమా కవరేజీ అందించడంతోపాటుగా కుటుంబానికి ఆర్థిక భద్రత అందిస్తుంది. మహిళా వినియోగదారులకు ఇది అత్యధిక మెచ్యూరిటీ ప్రయోజనాలను సైతం అందిస్తుంది. వైద్యమైన వినియోగదారుల అవసరాలను తీర్చేందుకు ఈ దీర్ఘకాలిక పొదుపు పథకం ఆదాయం ఏకమొత్తం రూపం లో లభిస్తుందని ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్‌ఇన్సూరెన్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అమిత్ పల్టా తెలిపారు.

## దివ్యంగులకు చెక్కుల పంపిణీ

**నారాయణఖేడ్, నవంబర్ 24 ప్రభాతవార్త:** దివ్యంగులు ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు పొందుకునేందుకు గాను స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.50 వేలను ప్రభుత్వం మంజూరు చేసింది. గురువారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు రూ.50 వేల చెక్కును అందజేశారు. కాగా నిజాంపేట కు చెందిన బంజ శ్రీనివాస్‌కు బర్రెల కొనుగోలుకు రూ.50 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు జారమహిపాల్‌రెడ్డి, నాగల్‌గిద్దా వైస్ ఎంపీపీ పండరియాదవ్, నారాయణఖేడ్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు జగ్దన్‌చారి, జడ్పీటీసీ లక్ష్మిబాయి రవీందర్‌నాయక్, ఎంపీపీ ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, ఎంపీడీఓ వెంకట్‌రెడ్డి, కంగ్టి మండల మాజీ మండల పార్టీ అధ్యక్షులు విశ్వనాథ్, భీంరా సర్పంచ్ మన్నే భూపాల్ ముదిరాజ్, నాగల్‌గిద్దా మండల తెరాస నాయకులు లక్ష్మన్, సీడీపీఓ సుజాత, సినియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.

## పన్ను రేట్ల తగించాల్సిన అవసరం ఉంది

### జాతీయ సదస్సులో ప్రొఫెసర్ భానుమూర్తి

**పటాన్‌చెరువు, నవంబరు 24, ప్రభాతవార్త:** వచ్చే బడ్జెట్‌లో, జీఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో పన్ను రేట్లను తగ్గించాల్సిన అవసరం ఉందని బెంగళూరులోని అంబేద్కర్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ బీఆర్ఎన్ఆర్ భూనుమూర్తి అభిప్రాయపడ్డారు. సామాజిక మండలి దక్షిణాతి ప్రాంతీయ కేంద్రం, హైద్రాబాద్ సౌజన్యంతో, గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సస్ హైద్రాబాద్‌లో గురువారం భారతీయ నేపథ్యంలో సామాజిక-ఆర్థిక రంగాల నుంచి మహమ్మారి-ఆధారిత సంక్షోభాలను బహుముఖ ప్రతిస్పందనలు, స్థితిస్థాపకతపై నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో భానుమూర్తి ప్రసంగించారు. భారత్‌ది పొదుపు-ఆధారిత వ్యవస్థ అని, ప్రపంచాలని అతిపెద్ద పొదుపుదారులలో ఒకటని, ఇతర దేశాలతో పోలిస్తే మనం ఈ విధంగానే బాగా ఎదుగుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గీతం హైద్రాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డీఆర్‌పీ చంద్రశేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.